ఇంటింటికీ మొక్కల పంపిణీ

పెద్దఅంబర్‌పేట, సెప్టెంబర్ 23: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి భావి తరాలకు పచ్చదనం అందించేందుకు కృషి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ చెవుల స్వప్న అన్నారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా సోమవారం పసుమాములతోపాటు సమీప కాలనీల్లో ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్వప్న మాట్లాడుతూ.. మొక్కలు లేకపోతే కాలుష్యం పెరుగుతుందని, పచ్చదనమే ప్రాణాలను కాపాడుతుందని, మంచి ఆరోగ్యానికి మొక్కలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సత్యనారాయణగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత..

ఇబ్రహీంపట్నంరూరల్, సెప్టెంబర్ 23 : వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి ప్రవంతి అన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని వ్యవసాయ మార్కెట్‌యార్డు, ప్రభుత్వ దవాఖానలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ .. ఆస్పత్రి ఆవరణను పరిశుభ్రంగా ఉం చాలని వైద్యాధికారులకు సూచించా రు. అలాగే, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ యార్డుకు ప్రతిరోజూ వందలాది మంది రైతులు వచ్చిపోతుంటారని, కూరగాయల వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించి మార్కెట్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ బర్లమంగ జగదీశ్‌యాదవ్, ఆస్పత్రి సిబ్బంది, ఎన్ఎస్‌జీ కమాండ్స్‌తోపాటు వ్యవసాయ మార్కెట్ యార్డు సిబ్బంది పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలి

- లేకపోతే కఠిన చర్యలు తప్పవు..
- చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ
- హాజరుకాని అధికారులపై ఫిర్యాదు
- దవాఖానకు వచ్చేవారిపట్ల దురుసుగా ప్రవర్తించకుండా ప్రేమగా మాట్లాడండి
- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులతో మాట్లాడుతూన్న ఎమ్మెల్యే యాదయ్య

చేవెళ్లటౌన్, సెప్టెంబర్ 23: ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య హెచ్చరించారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, ఆసుపత్రిలోని వార్డులను పరిశీలించి .. వైద్యసేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. హాజరు పట్టికను పరిశీలించి విధులకు హాజరుకాని డాక్టర్ల వివరాలను పరిశీలించి ..ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైద్యులు ఆసుపత్రిలో 24గంటలు అందుబాటులో ఉంటూ రోగులకు మెరుగైన వైద్యం అందించాలని.. లేకపోతే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రిలో డాక్టర్ రాసిన మందులు కాకుండా వేరే మందులు రోగులకు ఇస్తున్నారని దృష్టికి వచ్చిం దని, వైద్యం వికటించి ప్రాణాలకు అపాయం జరిగితే ఎవరూ బాధ్యత వహిస్తారని వైద్యులపై మండిపడ్డారు. నిత్యం ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల దురుసుగా ప్రవర్తించకుండా ప్రేమగా మాట్లాడి.. వారికి మెరుగైన వైద్యం అం దించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల కోసం ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ఆసుపత్రిలో ఏ చిన్న సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తామన్నారు. స్థానిక నాయకులు ఒకటికి పదిసార్లు ఆసుపత్రిని పర్యవేక్షించాలని అన్నారు. ఎమ్మెల్యే వెంట నాయకులు కృష్ణారెడ్డి, పెంటయ్య, శ్రీనివాస్ గౌడ్, నాయకులు, తదితరులు ఉన్నారు.

శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

శిక్షణా తరగతులను మిషన్ భగీరథ గ్రామ పంచాయతీ సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మిషన్ భగీరథ గ్రామ మంచినీటి సిబ్బందికి శిక్షణా తరగతుల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సాంకేతిక పరంగా మారిన టెక్నాలజీని వాడుకొని గ్రామాల్లో నీటిని వదలాలని తెలిపారు. ఈ శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని ఊర్లలో నీటిని ఎలా విడుదల చేయాలో. పంపులు ఎలా ఉపయోగించాలో తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హిమబిందు, రూరల్ వాటర్ సప్లై ఎస్ఈ ఆంజనేయులు, ఈఈ రాజేశ్వర్, డీఈ అఖిల, డివిజన్ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు అభయ హస్తం బాండ్లను అందజేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

మహిళా సంక్షేమానికి కృషి

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొత్తూరు, సెప్టెంబర్ 23: మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీలో జరిగిన ఓ సమావేశంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే అభయ హస్తం బాండ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రూ.500లకే పంట గ్యాస్ సిలిండర్ అందజేసి మహిళలకు అభయహస్తం అందిస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేస్తున్నదని చెప్పారు. ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఇప్పటికే రుణ మాఫీ, 200 యూనిట్ల ఉచిత కరెంట్, రూ.500లకే సిలిండర్ , తదితర పథకాలు లబ్ధిదారులకు అందజేస్తున్నామని వివరించారు. 6 గ్యారెంటీలను అమలుచేసి తీరుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షుడు సుదర్శన్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, నాయకులు వీరమోని దేవేందర్, వేణుగోపాల్‌గౌడ్, జనార్దనాచారి, పీర్లగూడెం మహేశ్‌గౌడ్, పెద్దిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, తుప్పర రమేశ్, జగన్‌గౌడ్, కడెంపల్లి బాబుగౌడ్, పాశం కృష్ణ, జెనిగ శివ, చింతసాయి తేజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ధర్మసాగర్‌ను నూతన పంచాయతీగా ఏర్పాటు చేయాలి



ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న ధర్మసాగర్ గ్రామస్తులు

చేవెళ్ల రూరల్, సెప్టెంబర్ 23 : చేవెళ్ల మండల పరిధి, గొల్లపల్లి అనుబంధ గ్రామం ధర్మసాగర్‌ను నూతన పంచాయతీగా ఏర్పాటు చేసేలా కృషి చేయాలని కోరుతూ ధర్మసాగర్ గ్రామస్తులు సోమవారం చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని నగరంలోని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ధర్మసాగర్ గ్రామస్తులు మాట్లాడుతూ.. ఏండ్లుగా ధర్మసాగర్ అనుబంధ గ్రామంగా ఉండడంతో అభివృద్ధి కుంటుపడుతుందని, ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటైతే అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని అన్నారు. దీనికి ఎంపీ సానుకూలంగా స్పం దించారని, ధర్మసాగర్‌ను నూతన పంచాయతీగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఎంపీని కలిసిన వారిలో ధర్మసాగర్ గ్రామస్తులు, స్థానిక నేతలు తదితరులు ఉన్నారు.

కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అబ్దుల్లాపూర్‌మెట్- గండిచెరువు గ్రామాల మధ్య ఉన్న వాగు అలుగు దుంకుతున్నది. అటుగా వెళ్తున్న ప్రజలు సరదాగా సెల్ఫీలు దిగుతూ సందడి చేస్తున్నారు. – అబ్దుల్లాపూర్‌మెట్

బాలికలకు పోషకాహారం అందించాలి

యాచారం, సెప్టెంబర్23: బాలికలకు పోషకాహారం అందించాలని ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కస్తూర్బా గాంధీ వసతి గృహంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కిశోర బాలికలకు రక్త హీనత పరీక్షలను సోమవారం నిర్వహించారు. డాక్టర్ సంతోషి.. బాలికల పోషణ స్థితిని నిర్ధారించారు. పోషణ మాసం లో భాగంగా పండ్లు, గుడ్లు, పాలు ప్రదర్శించి ..వాటిలోని పోషక విలువలపై ఐసీడీసీ సూపర్‌వైజర్ బాలికలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం వసతి గృహంలో ఎంపీడీఓ ఆధ్వర్యం లో స్వచ్ఛతా హీ సేవ-2024 కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి వసతి గృహం పరిసరాలను శుభ్రం చేశారు. స్వచ్ఛదనం, పచ్చదనాన్ని పెంపొందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. పర్యావరణ పరిరక్షణపై ప్లకార్డులను ప్రదర్శించారు. విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ బాలికలకు పోషకాహారాన్ని అందించాలన్నారు. వసతి గృ హంలో వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మొక్కలను పెంచిసంరక్షించాలన్నారు. అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెత్తాచెదారం వేస్తున్న పరిశ్రమపై చర్యలు తీసుకుంటాం

కొత్తూరు, సెప్టెంబర్ 23: రోడ్డుపై చెత్త, చెదారం వేస్తున్న మానస సరోవర్ స్పాంజ్ పరిశ్రమపై చర్యలు తీసుకుంటామని కొత్తూరు మున్సిపల్ కమిషనర్ బాలాజీ స్పష్టం చేశారు. కొత్తూరు మున్సిపాలిటీలో మానస సరోవర్ పరిశ్రమ చెత్త, ప్లాస్టిక్ కవర్లు వేసి పరిసరాలను అపరిశుభ్రం చేస్తున్నదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి కొత్తూరు మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో కమిషనర్ బాలాజీ సోమవారం పరిశ్రమ పరిసరాల్లో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పరిసరాలను అపరిశుభ్రం చేస్తున్న పరిశ్రమకు నోటీసులు ఇచ్చి చర్య లు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమం లో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో మాట్లాడుతున్న మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్

పంచాయతీ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు

ఆమనగల్లు, సెప్టెంబర్ 23: స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమనగల్లు ప్రభుత్వ దవాఖానలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న పంచాయతీ సిబ్బందికి అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం దవాఖాన ఆవరణలోనే చెవుడు, మూగ వ్యాధులకు సంబంధించినవారికి ఆవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కుసుమ మాధురి, ప్రభుత్వ దవాఖాన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరీక్షిత్ నరేందర్, డాక్టర్ నాగరాజు, ఎంపీవో వినోద, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకపోతే తొలగించండి

- రోడ్డుకు ఇరువైపులా ఉన్న అక్రమ డబ్బాలను తొలగించకపోతే మేమే తొలగిస్తాం..
- మున్సిపల్ టీపీవో శ్రీనివాసులు

ఫరూఖ్‌నగర్ తాసీల్దార్ కార్యాలయ సమీపంలో డబ్బాలను తొలగించాలని సూచిస్తున్న టీపీఓ శ్రీనివాసులు, సిబ్బంది

షాద్‌నగర్, సెప్టెంబర్ 23 : ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా, ఇష్టానుసారంగా నిర్మించుకున్న డబ్బాలను కచ్చితంగా తొలగించాలని మున్సిపల్ టీపీవో శ్రీనివాసులు అన్నారు. సోమవారం షాద్‌నగర్ మున్సిపాలిటీ ఫరూఖ్‌నగర్ తాసీల్దార్ కార్యాలయం ముందు రోడ్డుకు ఇరువైపులా వెలిసిన అక్రమ డబ్బాలను పరిశీలించిన అనంతరం డబ్బాలను తొలగించాలని సంబంధిత యజమానులకు ఆయన సూచించారు. ఒకవేళా మీరు తొలగించకుంటే మున్సిపల్‌శాఖ ఆధ్వర్యంలో జేసీబీల ద్వారా తొలగిస్తామని హెచ్చరించారు. తాసీల్దార్ కార్యాలయం ముందు ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడితే శాఖపరమైన కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. కార్యాలయం ముందు ఉన్న రోడ్డును ఇరువైపులా కబ్జా చేయడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగడంతో పాటు ఈ దారిగుండా వెళ్లే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, బాలికల ఉన్నత పాఠశాల, ఠాగూర్ హైస్కూల్, వివేకానంద బాలికల పాఠశాల, ప్రతిభ బాలికల జూనియర్ కళాశాల, పలు వసతి గృహాలకు చెందిన విద్యార్థులతోపాటు ఆఫీసర్స్ కాలనీ, రాఘవేంద్రకాలనీ, నోబుల్‌పార్క్ కాలనీ, శ్రీనగర్ కాలనీలకు చెందిన ప్రజలు నిత్యం ఈ దారిగుండానే రాకపోకలు సాగిస్తారని, రోడ్డుకు ఇరువైపులా వెలిసిన ఇనుప డబ్బాల నిర్మాణాలతో ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా రోడ్డును కబ్జాచేయడం చట్టవిరుద్ధమని, ఈ తరహా నిర్మాణాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

మేలైన యాజమాన్య పద్ధతులపై అవగాహన

షాబాద్, సెప్టెంబర్ 23: పశుపోషణలో పాడి రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ గొల్లపల్లి రత్నాకర్ అన్నారు. సోమవారం షాబాద్ మండల పరిధిలోని రేగడిదోస్వాడ గ్రామంలో సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుగుణమాల రైతు ఉత్పత్తిదారుల సంఘం పాడి రైతులకు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాడి రైతులు మంచిపాల దిగుబడి పొందడం కోసం చేపట్టాల్సిన చర్యలపై రైతులకు వివరించారు. పశువుల్లో వచ్చే వ్యాధులైన నట్టల నివారణ, పొదుగువాపు, వ్యాధి నిరోధక టీకాలు, సంకరజాతి పశువుల్లో వచ్చే పునరుత్పత్తి సమస్యలు, దాణా యాజమాన్యం, మేలైన పశుగ్రాసం, తదితర జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. షెడ్ నిర్వహణ, ఆధునిక యంత్రాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మైక్రాల్ రిమిడిస్ ప్రమోటర్ సిద్ధార్థ బావణాసి, ప్రొడక్షన్ మేనేజర్ కె.ఎల్.ఎన్.రావు, రైతులు అర్ద మల్లారెడ్డి, పీసరి మాధవరెడ్డి, వీర మల్లారెడ్డి, సురేశ్, శ్రీనివాస్, చంద్ర శేఖర్, మహేందర్‌రెడ్డి, శంకర్, ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంత్, ముద్దెంగూడ, కడ్మూరు, మేడిపల్లి గ్రామాల పాడి రైతులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలి

చేవెళ్ల రూరల్, సెప్టెంబర్ 23 : శంకర్‌పల్లి మండల పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశం శంకర్‌పల్లి మండల పరిధి జన్వాడ జడ్పీహెచ్ఎస్‌లో సోమవారం మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంతమో.. అచీవ్‌మెంట్ సర్వే, ఎఫ్ఎల్ఎన్, హరివిల్లు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. విద్యార్థుల ప్రగతి, హాజరు నమోదు, విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగా ఆన్‌లైన్‌లో వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్వీలు (రీసోర్స్ పర్సన్స్), ఉపాధ్యాయులు, సీఆర్పీలు (క్లస్టర్ రీసోర్స్ పర్సన్స్) తదితరులు పాల్గొన్నారు.

జోనల్ స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

షాబాద్, సెప్టెంబర్ 23: క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం షాబాద్ మండల కేంద్రంలోని పీఆర్ఆర్ స్టేడియంలో జోనల్ స్థాయి క్రీడాపోటీలను నిర్వహించారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, నాయకులు చేవెళ్ల స్వామి, ఏండీ అన్వర్, దండు రాహుల్‌గుప్తా, జనార్దన్‌రెడ్డి, రవీందర్‌నాయక్, మహేందర్‌గౌడ్, రాఘవేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులుపాల్గొన్నారు.

ఐక్యమత్యంతో పండుగలు జరుపుకోవాలి

కడ్తాల్, సెప్టెంబర్ 23: పండుగలను ఐక్యమత్యంగా జరుపుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పోచమ్మ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణనాథుడికి పూజలు నిర్వహించారు. అనంతరం మండప ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వివేకానంద, అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు మాధవులు, దాసు, నాయకులు వెంకటేశ్, మహేశ్, కృష్ణ, శ్రీను, జంగయ్య, అజయ్, మల్లేశ్, పర్వతాలు, మురళి, రమేశ్, యాదగిరి, అంజి, వేణు, ప్రశాంత్, శివ, తదితరులు పాల్గొన్నారు.

విష జ్వరాలతో అప్రమత్తంగా ఉండాలి

కడ్తాల్ (తలకొండపల్లి), సెప్టెంబర్ 23: వాన కాలంలో వచ్చే విష జ్వరాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ అన్నారు. సోమవారం తలకొండపల్లి మండల పరిధిలోని మాదాయిపల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, కామినేని దవాఖాన, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన, ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ.. ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని తెలిపారు. సీజనల్ వ్యాధులతో బాధపడుతున్న వారికి వైద్య సేవలు అందించడానికే, గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శిబిరంలో 225 మందికి వైద్య పరీక్షలు నిర్వహిం చి మందులు అందజేసినట్లు వైద్యులు అఖిల్, అనిల్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హైమావతి, మాజీ ఉప సర్పంచ్ జయమ్మ, నాయకులు రామస్వామి, శ్రీనివాస్, గౌరయ్య, తిరుపతయ్య, శేఖర్, గెలవలయ్య, పెంటయ్య, యాదయ్య, శ్రీను, చంద్రమౌళి, సత్యం, సుల్తాన్‌గౌడ్, సాయిలు, బుచ్చిబాబు, శ్రీశైలం, వినోద్‌కుమార్, సతీశ్, శ్రీకాంత్ ఏఎన్ఎం, ఆశ వర్కర్లు , తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు ప్రజలతో స్నేహభావంతో ఉండాలి

ఆమనగల్లు, సెప్టెంబర్ 23: పోలీస్ సిబ్బంది ప్రజలతో స్నేహభావంతో మసులుకోవాలని షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామి అన్నారు. సోమవారం ఆమనగల్లు పోలీస్ స్టేషన్‌ను ఏసీపీ సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి.. సిబ్బందితో వివిధ అంశాలపై మాట్లాడి పలు సలహాలు, సూచనలు చేశారు. అదే విధంగా శాంతి భద్రతల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యల గురించి సిబ్బందికి సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో రికార్డులు పరిశీలించారు. ఆయన వెంట సీఐ ప్రమోద్‌కుమార్, ఎస్ఐ వెంకటేశ్, పోలీసులు ఉన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి మొయినాబాద్‌కు ఇవ్వాలి

మొయినాబాద్, సెప్టెంబర్23: సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని మొయినాబాద్ మండలానికి ఇవ్వాలని టీపీసీసీ సభ్యుడు షాబాద్ దర్శన్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. షాబాద్ మండలంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోకి మొయినాబాద్, షాబాద్ మండలాలు వస్తాయని చెప్పారు. మార్కెట్ కమిటీ ఏర్పాటు అయిన నాటి నుంచి ఒక్కసారి మాత్రమే మొయినాబాద్ మండలానికి చెందిన వ్యక్తికి ఇచ్చారని.. ప్రతిసారీ షాబాద్ మండలానికి ఇస్తున్నారని అన్నారు. ఈ సారి మాత్రం మొయినాబాద్ మండలానికి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని లేని పక్షంలో ఆందోళన చేపడుతామని అన్నారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, నాయకులు శ్రీనివాస్‌యాదవ్, మాజీ ఎంపీటీసీ పట్నం రాంరెడ్డి, మాజీ సర్పంచ్ ప్రవీణ్‌కుమార్, మర్రి రవీందర్‌రెడ్డి, రేనెట్ల మల్లేశ్‌గౌడ్, మహేందర్‌ముదిరాజ్, జంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మీనాజూద్దీన్, రాములు, జంగయ్య, అనిల్, బోడ నర్సింహులు, మల్లేశ్‌గౌడ్, రామదాసు, విష్ణు, చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖులను కలిసిన గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ

ఇబ్రహీంపట్నం/అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 23 : నూతనంగా నియమితులైన రాష్ట్రంలోనే అతిపెద్ద మార్కెట్‌కమిటీ అయిన గడ్డిఅన్నారం మార్కెట్‌కమిటీ పాలకవర్గ సభ్యులు సోమవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు, (సీఎం ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్‌రెడ్డి, శాసనమండలి సభ్యులు, మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులను కలిశారు. కలిసినవారిలో గడ్డిఅన్నారం మార్కెట్‌కమిటీ చైర్మన్ చిలుకల మధుసూదన్‌రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కరాచారి, డైరెక్టర్లు అంజయ్య, లక్ష్మి, మచ్చేందర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, గణేశ్ నాయక్, నర్సింహా, మధుసూదన్‌రావు, నవరాజ్, గోవర్ధన్‌రెడ్డి, వెంకట్‌గుప్తా, జైపాల్‌రెడ్డి, ఇబ్రహీంలు ఉన్నారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గానికి వారు అభినందనలు తెలిపారు.

సిబ్బందికి పీపీఈ కిట్లు పంపిణీ

మొయినాబాద్, సెప్టెంబర్ 23: పరిసరాలను శుభ్రం చేయడంలో కార్మికులు కీలకపాత్ర పోషిస్తారని ఎంపీడీఓ సంధ్య అన్నారు. మండల పరిధిలోని చిలుకూరు గ్రామ పంచాయతీలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా సోమవారం పంచాయతీ సిబ్బందికి పీపీఈ కిట్లు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే గ్రామాల్లో పారిశుధ్య పనులు చేయడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. కార్మికులు ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య పరిస్థితులను పరీక్షించుకోవడం కోసం పీపీఈ కిట్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో అధికారి దామోదర్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్, కారోబార్ రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

అపూర్వ సమ్మేళనం..

60 ఏండ్ల తర్వాత కలుసుకున్న చిన్ననాటి మిత్రులు

ఆమనగల్లు, సెప్టెంబర్ 23 : బాల్యం మరువలేని జ్ఞాపకం.. ఏ స్థాయిలో ఉన్నా చిన్ననాటి మిత్రులు కనిపిస్తే తెలియకుండానే చిన్న పిల్లలం అయిపోతాం... గ్రామంలో చేసిన చిలిపి చేష్టలు, ఆడుకున్న బొమ్మలాటలు, అల్లరి పనులు తలుచుకుంటూ ఆనందంలో మునిగితేలుతాం... సోమవారం మాడుగుల మండలం, గిరికొత్తపల్లి గ్రామానికి చెందిన సుమారు 60 ఏండ్ల నాటి బాల్యమిత్రులు పున్న పద్మమ్మ, చిలువేరు అండాళు, ఈడెం మంగమ్మ, ఆరుగొండ లక్ష్మమ్మ, ఇట్టే నారాయణమ్మ, కాటిక యాదమ్మ, ఇట్టే పుష్పనీలా, పాపమ్మ, కృష్ణమ్మ, పెంటమ్మలు కలుసుకుని ఆనందంలో మునిగితేలారు. సుమారు 60 ఏండ్ల తర్వాత ఆనాటి స్నేహితులంద రూ ఒక వేదిక వద్ద కలుసుకోవడంతో పండు గ వాతావరణం నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చిన్ననాటి స్నేహితులు కలిసి బాల్యస్మృతులను గుర్తు చేసుకున్నారు. ఆత్మీయ ఆలింగనాలు..పలకరింపులు, ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమం చిలువేరు అండాళు నివాసగృహంలో జరిగింది.

సమస్యలు పరిష్కరించండి..

మొయినాబాద్, సెప్టెంబర్23: రోడ్ల మీద మురుగు పారుతున్నా.. రహదారులు అధ్వానంగా మారినా ఎవరు పట్టించుకోవడం లేదని మండల కేంద్రంలోని గుల్సన్ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం వారు ఎంపీడీఓ సంధ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట